CHANDU RK NEWS

Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 280 , పేజీలు : 08, వెల రూ. 4 రూ/ శనివారం 26 - 04 - 2025

విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

## నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తాం



- ఎంఎస్ఎం ఈ పార్కుపై అపోహలు వద్దని.. కడప జిల్లాలోనే ఏర్పాటు చేస్తామని సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.
- ఐటీ పార్క్ ఏర్పాటుపై సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు సూచించారని అన్నారు. మిగతా 2లో

వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్

టెక్నాలజీతో రియల్టైమ్లో సేవల డెలివరీ

పహల్గం ఉగ్రదాడి మృతులకు రూ.10 లక్షల పరిహారం: చంద్రబాబు

ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకతపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు వర్క్‌షాప్

వర్క్‌షాప్‌కు హాజరై ప్రారంభోపన్యాసం చేసిన సీఎం చంద్రబాబు

ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపై సీఎం మార్గనిర్దేశం

ఈ వర్క్‌షాప్‌కు హాజరైన సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు

## ప్రజా సేవల్లో హ్యుమానిటీ..

# పాలనలో ఏఐ

**పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికత**

**రాష్ట్రంలో త్వరలోనే భారీ డేటా లేక్**



పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కుప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో మిగతా 2లో

## వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లకు ప్రలోభాలు.. ప్రత్యేక విమానాలేంటి



- ఏపీలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల ఆర్థిక మూలాల మీద దెబ్బ కొడతామని కూటమి నేతలు బెదిరించడం కరెక్ట్ కాదని మండిపడ్డారు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ
- రాజకీయాల్లో ఇటువంటి సాంప్రదాయం మంచిది కాదని హితవు పలికారు.

విశాఖపట్నం: ఏపీలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల ఆర్థిక మూలాల మీద దెబ్బ కొడతామని కూటమి నేతలు మిగతా 2లో

## రష్యాపై ఆంక్షలు తొలగించడం లేదు

రష్యా- ఉక్రెయిన్ ల మధ్య యుద్ధం ముగించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.



రష్యా- ఉక్రెయిన్ ల మధ్య యుద్ధం ముగించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.ఈక్రమంలో మాస్కోతో సంబంధాలు బలోపేతం చేసుకోవాలని భావిస్తూ.. ఆ దేశంపై గతంలో విధించిన ఆంక్షలను తొలగించాలని ట్రంప్ మిగతా 2లో

## జెలెన్‌స్కీ యుద్ధాన్ని పొడిగిస్తున్నారు: ట్రంప్

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు.



కీవ్: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. శాంతి ఒప్పందంలో భాగంగా క్రిమియాను రష్యాకు అప్పగించే విషయంలో వెనక్కి తగ్గకుండా రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని మిగతా 2లో

## ఈ దేశంపై మీకు ప్రేమ లేదా



- జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు.
- ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు.
- పహల్‌గామ్‌లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు

సిద్దిపేట: జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ మిగతా 2లో

## పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు

# తెలంగాణ ప్రభుత్వం సంతాపం

**సీఎం రేవంత్ నేతృత్వంలో క్యాండిల్ ర్యాలీ**

**ఏఐసీసీ కార్యాలయంలో అమరులకు కాంగ్రెస్ నేతల నివాళి**

**ఏఐసీసీ పిలుపు మేరకు శుక్రవారం ఈ ర్యాలీ నిర్వహించనున్నారు.**

మంగళవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు.. కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రవాదులు తుపాకులతో విరుచుకుపడగా.. 26 మంది పర్యాటకులు మృతి చెందారు.
కాగా ఈ ఘటనతో యావత్ భారతదేశం ఉలిక్కిపడిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటన సమయంలో జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి తెలంగాణకు తిరిగి వచ్చారు.
అనంతరం గురువారం ఉదయం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయం లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.
కశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించాలనుకున్న క్యాండిల్ ర్యాలీ వాయిదా పడింది.

నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా నుండి ఇందిరా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందని సీఎంవో వర్గాలు వెల్లడించాయి



హైదరాబాద్: మంగళవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు.. కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రవాదులు తుపాకులతో విరుచుకుపడగా.. 26 మంది పర్యాటకులు మృతి చెందారు.కాగా ఈ ఘటనతో యావత్ భారతదేశం ఉలిక్కిపడిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటన సమయంలో జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి తెలంగాణకు తిరిగి వచ్చారు. అనంతరం గురువారం ఉదయం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయం లో మిగతా 2లో

## 'భూ భారతి' రైతులకు

# న్యాయం చేస్తుంది

భూములకు రక్షణ గా భూభారతి
భూములపై ఉన్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రక్షణగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
భూభారతి పై రైతులకు అవగాహన సదస్సు కల్పించడంలో భాగంగా అక్కన్నపేట లోని రైతు వేదికలో, హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) లో గల శుభం గార్డెన్ లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.



భూములపై ఉన్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రక్షణగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మిగతా 2లో

## బాబు ష్యూరిటీ-గ్యారంటీ ఏమైంది..

# సంపద సృష్టి ఎక్కడ?




- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నీతులు చెబుతున్నారా? అంటూ కూటమి సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.
- మా ప్రభుత్వం కంటే ఎక్కువగా కూటమి సర్కార్ అప్పు చేసిందని చెప్పుకొచ్చారు.

# 'కూలీ' అనే పదం వాడొద్దు'

**గత ప్రభుత్వం పంచాయతీ నిధులన్నీ నిర్వీర్యం చేసింది**

ఏపీలో అమరావతి లోని సికె కన్వెన్షన్ హాల్లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సభ ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు.




అమరావతి:ఏపీలో అమరావతి లోని సికె కన్వెన్షన్ హాల్లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. మంగళగిరిలో జరిగిన మిగతా 2లో

# ఈ సస్పెన్షన్ తాత్కాలికమే... మళ్లీ వస్తా

**రాజకీయ క్రీడలో బలైపోయానేమో అనిపిస్తోంది**

వైఎస్సార్‌సీపీ నుంచి సస్పెండ్ చేయడంపై ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ స్పందించారు

క్రమశిక్షణ పరమైన కారణాలతో దువ్వాడపై సస్పెన్షన్ వేటు

ఇటీవలే సస్పెండ్ చేసిన వైసీపీ హైకమాండ్

పార్టీ కోసం చాలా కష్టపడి పనిచేశానన్న దువ్వాడ



వైఎస్సార్‌సీపీ నుంచి సస్పెండ్ చేయడంపై ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ స్పందించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తనకు ఇన్నాళ్లు గౌరవం ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం చాలా కష్టపడ్డానని.. అకారణంగా తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని దువ్వాడ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత కారణాలను బూచిగా మిగతా 2లో

మాస్టర్ ప్లాన్ రోడ్లు, ప్రాజెక్టులను త్వరితగతిన పట్టాలెక్కించాలి

టిడ్కో ఇళ్ల మంజూరు, రిజిస్ట్రేషన్ ప్రక్రియల్లో అవకతవకలపై విచారణ జరిపించాలి

సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తపడాలి

విశాఖపట్టణం జిల్లా సమీక్ష మండల సమావేశంలో ఇన్ఛార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి

భాగస్వామ్యమైన ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జేసీ, వీఎంఆర్డీఏ కమిషనర్, ఇతర అధికారులు

# ఆర్థిక రాజధాని ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దాలి

ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: దేశంలో ప్రముఖమైన నగరాల్లో ఒక్కటైన విశాఖపట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని, ఆర్థిక రాజధాని ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని, సరైన కార్యాచరణతో ముందుకెళ్లాలని జిల్లా ఇన్ఛార్జి మంత్రి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఆర్థికంగా రోజురోజుకూ ఎదుగుతున్న విశాఖ నగర గౌరవాన్ని, ప్రతిష్టతను కాపాడుకునేలా సమష్టి కృషి చేయాలని సూచించారు. విశాఖపట్టణం జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో ఆయన వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు.సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లాలోని చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి, జిల్లా స్థితిగతుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ మాస్టర్ ప్లాన్ రోడ్లపై, ఇతర ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.సమావేశంలో భాగంగా జిల్లా ఇన్ఛార్జి మంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. దేశంలోనే అత్యధికంగా ఆదాయ వనరులు కలిగిన నగరం విశాఖపట్టణం అని అభివృద్ధికి ఇక్కడ అన్ని రకాల అవకాశాలు ఉన్నాయని, దానికి అనుగుణంగా ముందుకు సాగుదామన్నారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపుదామని, ప్రజలకు మంచి సేవలందిద్దామని మంత్రి పేర్కొన్నారు. పేదలందరికీ ఉపయోగపడే విధంగా ప్రభుత్వం ఆక్రమణల క్రమబద్ధీకరణ నిమిత్తం జీవో నెం.30ని తీసుకొచ్చిందని, దీని ఆవశ్యకతను, ప్రయోజనాలను ప్రజలకు మరింత వివరించాల్సి ఉందని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని అదనపు తాగునీటి ట్యాంకులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. శానిటేషన్ కు ప్రాధాన్యత ఇచ్చి చర్యలు చేపట్టాలని సూచించారు. వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టే మాస్టర్ ప్లాన్ రోడ్లను, ఇతర ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పట్టాలెక్కించాలని నిర్దేశించారు. మాస్టర్ ప్లాన్ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. సదరం స్లాట్ల విషయంలో వెసులుబాటు కల్పించాలని, ప్రజలకు సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో స్లాట్ ఇవ్వాలని సూచించారు. మేఘాద్రి గెడ్డ, గంభీరం రిజర్వాయర్ల నిర్వహణపై సమీక్షించిన ఆయన ప్రభుత్వ నిర్దేశాల మేరకు తుది చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నగరంలో పలు చోట్ల వీధి దీపాలు సరిగ్గా వెలగటం లేదని ప్రజా ప్రతినిధులు ప్రస్తావించగా వెనువెంటనే ఆడిట్ చేయించి ఎక్కడెక్కడ అవసరమో అక్కడ వీధి దీపాలు యుద్ధప్రాతిపదికన వేయించాలని అధికారులను ఆదేశించారు.

## టిడ్కో అవకతవకలపై కమిటీతో విచారణ

టిడ్కో ఇళ్ల నిర్మాణాలు, మంజూరు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పలు అవకతవకలు జరిగాయని, జాబితాలు తారుమారు అయ్యాయని పలువురు ప్రజా ప్రతినిధులు ప్రస్తావించగా దీనిపై ప్రత్యేక కమిటీ ద్వారా విచారణ చేయించాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి సూచించారు. నిజనిర్ధారణ చేయాలని, తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాధారణంగా సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టే వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు సహకారం అందించాలని సూచించారు. 100 గజాల లోపు స్థలంలో ఇళ్లు కట్టుకునే వారికి సెల్ఫ్ సర్టిఫికేషన్ విషయంలో అడ్డంకులు సృష్టించకుండా అవగాహన కల్పించాలని చెప్పారు. జీవీఎంసీ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో చేపట్టబోయే పనులకు సంబంధించి మాస్టర్ ప్లాన్ అనుసరించాలని, దీనికి తగ్గట్టు కార్యాచరణ రూపొందించి ముందుకెళ్లాలని నిర్దేశించారు. వైద్యారోగ్య శాఖ పరిధిలో అందజేసే పింఛన్ల వెరిఫికేషన్ ప్రక్రియ పక్కాగా జరగాలని, అర్హులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం డీఆర్సీ సమావేశపు సారాంశాన్ని మంత్రి మీడియాకు వివరించారు.

## పలు సమస్యలను నివేదించిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ పరిపాలనాపరమైన అంశాల్లో అధికారులు త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని, కాలయాపన చేయరాదని పేర్కొన్నారు. నగరంలో ఆయా ప్రాంతాల్లోని అవసరాలకు సరిపడా సామర్థ్యం కలిగిన వీధి దీపాలు వేయాలని, దీని కోసం ముందుగా ఆడిట్ చేయాలని సూచించారు. ఇదే అంశంపై తూర్పు, ఉత్తర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా స్పందించారు. విశాఖ వ్యాలీ స్కూల్ రోడ్డులో గత కొంతకాలంగా వీధి లైట్లు వెలగటం లేదని ప్రస్తావించారు. గాజువాక ప్రాంతంలో జీవో.45 అమల్లో మరింత వెసులుబాటు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.30లో నిర్దేశించిన గడువును 2019 నుంచి 2024 వరకు పెంచాల్సి ఉందని, అప్పుడే ఎక్కువ మందికి ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. పట్టాతో పాటే కన్వేయన్స్ డీడ్ కూడా ఇవ్వాలని కోరారు. అబ్జెక్షనబుల్ ఆక్రమణల క్రమబద్ధీకరణపై కూడా తుది నిర్ణయం తీసుకోవాలని, దీనిపై ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేశారు. గాజువాకలో విలేజ్ రెవెన్యూ మ్యాప్ ను సవరించాలని, పట్టణ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన చర్యలు చేపట్టాలని సూచించారు. పెదగంట్యాడ పరిధిలో అన్నా క్యాంటీన్, డిజిటల్ లైబ్రరీ పెట్టాలనుకునే స్థలాలపై ఉన్న కేసుల విషయంలో వేగవంతమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. రాజీవ్ గృహకల్ప నివాసాలను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారిలో అదనపు కల్వర్టులు, గంగవరం పోర్టులో ఆర్ %ఢ% ఆర్ కింద ఉద్యోగ నియామకాలు, భూ పరిహారం చెల్లింపులు తదితర అంశాలపై మాట్లాడారు. పాఠశాలల్లో చేపట్టే నిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ ను అనుసరించాలని అభిప్రాయపడ్డారు.వేపగుంట - పినగాడి రోడ్డు అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని, గత 8 నెలలుగా కాలయాపన జరుగుతోందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించామని త్వరలోనే ఎన్.డి.బి. సాయంతో రోడ్డు పనులు చేపడతామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. చినముషిడివాడ సర్వే నెం.163లో ఆక్రమణలు జరిగాయని తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఒక సెంటు స్థలాలు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ఇతర అంశాలపై ప్రస్తావన తీసుకొచ్చారు. టిడ్కో ఇళ్ల విషయంలో విచారణ జరిపించాలని, అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. గతంలో ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లేదని సంబంధిత అధికారులు చెప్పటంతో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్పందించారు. అధికారులు అలా ఎలా చెబుతారు. జాబితా లేకపోవటమేంటి. అనర్హులకు రిజిస్ట్రేషన్లు జరగడమేంటి. అలా జరిగితే విచారణ జరిపించండి అని పేర్కొన్నారు. సదరం స్లాట్ల బుకింగులో ఇబ్బందులను తొలగించాలని, ప్రజలకు సమీపంలోని ఆసుపత్రుల్లో స్లాట్ అవకాశం కల్పించాలని గణబాబు సూచించారు. కరాసలో రాత్రిపూట అల్లర మూకల ఇబ్బంది ఉందని, గంజాయి బ్యాచ్ లు ఎక్కువయ్యాయని చర్యలు చేపట్టాలని చెప్పారు. కాకాణినగర్ వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని చెప్పారు. దీనిపై వీఎంఆర్డీఏ కమిషనర్ స్పందిస్తూ అప్రూవల్ అయ్యిందని, త్వరలోనే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.100 గజాల లోపు స్థలం కలిగిన వారు చేపట్టే ఇళ్ల నిర్మాణాలకు అధికారులు అడ్డంకులు కలిగిస్తున్నారని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ ప్రస్తావించారు. ప్రభుత్వం వెసులుబాటు కల్పించినప్పటికీ అధికారులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. అవగాహన కల్పించాల్సింది పోయి.. అవస్థలకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ప్రజాప్రతినిధుల రిఫరెన్సును పరిగణలోకి తీసుకోవాలని, అధికారులు త్వరితగతిన స్పందించాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు పేర్కొన్నారు. అధికారుల పనితీరులో మరింత మార్పు రావాల్సి ఉందని పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన చర్యలు చేపట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఇనిస్టిట్యూషన్ ఫర్ డెవలప్మెంట్ స్టడీస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం గతంలో చర్యలు తీసుకుందని, దానికి కావాల్సిన స్థలాన్ని మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఒకే ప్రాంతంలో ఎక్కువ కాలం పని చేసే ఉపాధ్యాయులకు తప్పకుండా బదిలీలు చేయాలని, మరలా వారిని డిప్యుటేషన్ పై పాత చోట కార్యాలయాల్లో విధులు కేటాయించరాదని సూచించారు.నేరెళ్లవలస - తాళ్లవలస రోడ్డును మార్చాలని దాని వల్ల ప్రయోజనాలు లేవని తూర్పు, దక్షిణ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, వంశకృష్ణ యాదవ్ లు అభిప్రాయపడ్డారు. పునఃపరిశీలన చేయాలని కోరారు.ఉత్తర నియోజకవర్గ పరిధిలోని రాంజీనగర్ లో పాఠశాలను హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని కోరారు. మాధవధారలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. హైవే నుంచి బీచ్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ రోడ్లను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. వైజాగ్ నుంచి విజయవాడ విమాన సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. ఫిల్మ్ నగర్ బోర్డుకు కేటాయించిన స్థల మంజూరు విషయాన్ని పునః పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు.




## జీవీఎంసీ పరిధిలో జోన్ల పునర్వ్యవస్థీకరణపై కలెక్టర్ వివరణ

పరిపాలనపరమైన సౌలభ్యం కోసం జీవీఎంసీ పరిధిలోని జోన్లను పునర్వ్యవస్థీకరణ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంత్రికి, జిల్లా ప్రజా ప్రతినిధులకు వివరించారు. ప్రస్తుతం ఉన్న జోన్లను ఆయా నియోజకవర్గాల ఏరియాకు అనుగుణంగా మారుస్తామని చెప్పారు. ఒక్కో నియోజకవర్గానికి ఒక జోన్ వచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించారు.సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ ఆయిల్ అండ్ సీడ్స్ గ్రోవర్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా ఇన్ఛార్జి రెవెన్యూ అధికారి సత్తిబాబు, ఆర్డీవో సంగీత్ మాధుర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



కారంపూడి ఏప్రిల్ 25యువతరం న్యూస్: కారంపూడి మండల కేంద్రమైన బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న కోనేటి. కావ్య శ్రీ ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో పల్నాడు జిల్లాలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.. దీంతో కలెక్టర్ అరుణ్ బాబు శుక్రవారం కారంపూడి పట్టణంలోని కావ్య శ్రీ ఇంటికి .. స్వయంగా ఆయన వెళ్లి కావ్య శ్రీ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ కావ్య శ్రీ, చదువుకి అయ్యే ఖర్చు మొత్తం.. ప్రభుత్వం బరాయిస్తుందని కలెక్టర్ కుటుంబానికి భరోసా కల్పించారు. ఇంకా ఉన్నత చదువుల్లో మంచి మంచి ఫలితాలు సాధించి .. తమ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, గురజాల ఆర్డిఓ మురళి ,మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ టు రవికుమార్, తాహసిల్దార్ వెంకటేశ్వర నాయక్, ఎంపిడిఓ గంట శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అనంత శివ , తదితర స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు .

## డీఆర్సీలో చంద్రమౌళి, మధుసూధనరావులకు ఘన నివాళి

ఉగ్రదాడిని ఖండించిన ఇన్ఛార్జి మంత్రి డీవీబీ స్వామి, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: కశ్మీర్ - పెహల్గాం జిల్లాలో జరిగిన ఉగ్రవాదుల దాడి ఘటనలో మృత్యువాత పడిన జె.ఎస్. చంద్రమౌళి, మధుసూధన రావులకు విశాఖపట్టణం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాలులో శుక్రవారం జరిగిన డీఆర్సీ సమావేశంలో జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీలు బొత్స సత్యనారాయణ, చిరంజీవి రావు, ఎమ్మెల్యేలు గణబాబు, పల్లా, వంశీ, వెలగపూడి, విష్ణుకుమార్ రాజు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, సీతంరాజు సుధాకర్, గండి బాబ్జీ, జేసీ, వీఎంఆర్డీఏ కమిషనర్, ఇతర అధికారులు లేచి నిల్చొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇన్ఛార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దాడి ఘటనను ఖండించారు. దేశ ప్రధాని తీసుకునే నిర్ణయాలకు అందరూ కట్టుబడి ఉండాలని, జాతి సమైక్యతకు అనుగుణంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు తో మొదలైన గందరగోళం





ఎంపికైన వాళ్ల కాకుండా ఎవరికి నచ్చిన వాళ్ళు ఇస్తున్నారని ప్రజలు ఆందోళన

అధికారుల్ని అడగగా ఇప్పుడు పోనివ్వండి. మళ్లీ సారి చూద్దామని సమాధానం




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామపంచాయతీలో అధికారులు కావాలనే సమగ్ర సర్వేలో తప్పుడు ఎంపికలు చేసి పేదలను మోసం చేస్తున్న ఘటన ఇక్కడ కనిపిస్తుంది.వివరాల్లోకి వెళితే స్థానికంగా అధికార బలం చూసుకుంటూ కొందరు ప్రజాప్రతినిధులు అధికారులు కుమ్మక్కై అర్హత కలిగిన పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందకుండా చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించి అర్హత కలిగిన నిజమైన ప్రతి ఒక్క పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందాలని స్థానికులు ఎం,పీ,డీ,వోకి అదేవిధంగా స్థానిక డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఎంతో కాలం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మేము పనిచేస్తున్నప్పటికీ మాకు ఇల్లు రాకపోయినా పర్వాలేదు. పేదవానికి ఇల్లు వస్తుందని ఆశపడ్డాము కానీ అధికారులు తప్పుడు సర్వే వల్ల వచ్చిన కొన్ని ఇల్లనే తప్పు దోవ పట్టిస్తున్నారు. ఇది రాజకీయ బలమా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమా అర్థం కావట్లేదని స్థానికులు దీనస్థితిలో ఉండిపోయారు.కచ్చితంగా అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందాలని అలా కాకుండా అధికార బలంతో అధికారుల నిర్లక్ష్యంతో తప్పు దోవ పట్టిస్తే సహించేది లేదని తెలిపారు. తరువాత లిస్టులో చూసుకుందాం అని చెప్పటం చాలా బాధాకరంగా ఉందంటూ వాపోయారు. కచ్చితంగా మళ్ళీ సర్వే చేసి నిజమైన అర్హత కలిగిన పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందాలని అందని పక్షంలో కార్యాలయాల ఎదుట భారీ ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## కులగణన పై 26న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్



కడప ఏప్రిల్ 25 యువతరం న్యూస్: బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఈ నెల 26 తేదీన ఉదయం 10 గంటలకు వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో జరగబోవు జనగణనలో కులగణన చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలనీ ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పాల్గొంటున్నాయని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ తెలిపారు. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీల నేతలకు ప్రజా సంఘాలకు ఆహ్వానం అందజేసిన బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ నేతలు ఈ సందర్భంగా డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ దేశ జనాభాలో 60 శాతంగా ఉన్న బీసీ కులాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, విద్య పరంగా, రాజకీయ పరంగా వెనుకబడి ఉన్నారు. దీనికి ప్రధాన కారణం ఈ దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులదే. ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు బీసీలను పావులుగా వాడుకొని, బీసీ ఓట్లు వేసుకునే దిశగా అడుగులు వేస్తూ సీట్ల కేటాయింపుల్లో దగా మోసం చేస్తున్నారు. కుల జనగణన చేపట్టాలని,బీసీ కులాలకు 52% రిజర్వేషన్లు, జనాభా శాతం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి. సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ అవకాశాలలో సమానత్వం కోసం జరగబోయే పోరాటాలకు మీ అమూల్యమైన సలహాలు, సూచనలు, భవిష్యత్తు కార్యాచరణకై కడప ప్రెస్ క్లబ్ నందు జరుగు రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రత్యక్ష భాగస్వామ్యం అవుతున్నాయని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ అందరికి ఆహ్వానం పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ నాయకులు రాము,శ్రీనివాసులు,నవీన్,శివ,మనోజ్, ఉదయ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు రెంటాల చిన్న పుల్లయ్య నేత్రదానం





పులివెందుల ఏప్రిల్ 25 యువతరం న్యూస్: పులివెందుల పట్టణం జొన్న వెంకటయ్య వీధి కి చెందిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు రెంటాల చిన్న పుల్లయ్య (76 సంవత్సరాలు) మరణించడం తో ఆయన భార్య వరదమ్మ, కుమారుడు పుల్లయ్య, కుమార్తె హరిత, కోడలు విజయ కుమారి, అల్లుడు శివ కుమార్ లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన 7093204537 లేదా 9966509364 లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని చలపతి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచం మలేరియా దినోత్సవం

డాక్టర్ సుభాషిని







లింగాల ఏప్రిల్ 25 యువతరం న్యూస్: ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని లింగాలలో ఘనంగా మలేరియా దినోత్సవం జరిగింది.ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. వైద్య అధికారిని డాక్టర్ సుభాషిని మాట్లాడుతూ ప్రజల అవగాహన కలిగి ఉండాలన్నారు. దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంట్లో శుభ్రత నీటి నిలువలపై జాగ్రత్త పాటించాలన్నారు. చిన్నపాటి జబ్బులకైనా వైద్యులను సంప్రదించి చికిత్సలు పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధికారి సిద్దయ్య సిహెచ్ఓ శివరాం సి. హెచ్. ఎన్ కుసుమకుమారి. సూపర్ వైజర్ ఆసియా భేగం, అంగడి వాణి కార్యకర్తలు, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

# సీబీఎన్ బ్రాండ్‌తో ఉక్కు రంగంలో పెట్టుబడులు

**రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్**

**ముంబైలోని ఇండియా స్టీల్ 2025 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న టి.జి భరత్ బృందం**

**మంత్రి టి.జి భరత్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం**

**రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలను వివరించిన మంత్రి టి.జి భరత్**

కర్నూల్ విద్య ఏప్రిల్ 25 యువతరం న్యూస్: ఉక్కు రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. భారత ఉక్కు మంత్రిత్వ శాఖ మరియు ఫిక్కి ఆధ్వర్యంలో ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఇండియా స్టీల్ 2025 పేరుతో ఉక్కు రంగంపై 6వ అంతర్జాతీయ ప్రదర్శన - సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్ బృందం పాల్గొనింది. ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుండి పెద్ద పెద్ద స్టీల్ కంపెనీల ప్రతినిధులు వచ్చారు. ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. ఎగ్జిబిషన్‌లో భాగంగా రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అధ్యక్షతన సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ - అపార అవకాశాలు పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర భారీ పరిశ్రమలు %డ% ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సంజయ్ రాయ్, ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఈవై మాడరేటర్ వినాయక్ విపుల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల ప్రతినిధులతో మంత్రి టి.జి భరత్ ముఖాముఖిగా మాట్లాడారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు దూరదృష్టితో హైదరాబాద్ ఇప్పుడు మహానగరంగా అభివృద్ధి చెందిన విషయాన్ని పెట్టుబడిదారులతో పంచుకున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. కేవలం సీబీఎన్ బ్రాండ్‌తోనే ఏపీకి పెట్టుబడిదారులు తరలివస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే ఎనిమిదిన్నర లక్షల కోట్ల పెట్టబడులు రాష్ట్రానికి వచ్చాయని వివరించారు. విజన్ 2029, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు పెట్టుకొని సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు పెట్టుబడిదారులు ముందుకు రావాలని కోరారు. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలంలో రెండు దశల్లో రూ.1,47,162 కోట్ల వ్యయంతో ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా మేనేజ్‌మెంట్ సంవత్సరానికి మొత్తం 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తుందని వివరించారు. కాన్ఫరెన్స్ అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. పెట్టుబడిదారుల ప్రశ్నలన్నింటికీ తాము సమాధానమిచ్చి వారి సందేహాలన్నీ నివృత్తి చేసినట్లు పేర్కొన్నారు. వీరితో నిరంతరం మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తామని చెప్పారు.




## తక్కువ ధరకే కేజీ బంగారం

# ఇప్పిస్తానంటూ టోకరా

**రూ.48.50 లక్షలతో నిందితుడు పరార్**

**కర్నూలు టూ టౌన్ లో బాధితులు ఫిర్యాదు**

**నిందితుడు అరెస్టు, 45.91 లక్షలు రికవరీ**

**సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి, ముద్దాయిని గుర్తించిన పోలీసులు**

**ఎవరైనా తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటే నమ్మి మోసపోవద్దని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి**

కర్నూల్ క్రైమ్ ఏప్రిల్ 25 యువతరం న్యూస్: తక్కువ ధరకే కేజీ బంగారాన్ని ఇప్పించి అధిక లాభానికి అదే బంగారాన్ని అమ్మి సొమ్ము చేయిస్తానని నమ్మించి డబ్బుతో పరారైన నిందితున్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అరెస్టు చేశామని కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు. ఈ సంధర్భంగా శుక్రవారం కర్నూల్ డిఎస్పి డిఎస్పీ కార్యాలయంలో కేసుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్, విజయనగర్ కాలనీకి చెందిన రంగు నాగేష్ అలియాస్ నాగిరెడ్డి అనే వ్యక్తి హైదరాబాద్ లోని సనత్ నగర్ లో నివాసం ఉంటున్న సంతోషమ్మనుకలిసి తనకు రూ.60 లక్షలు ఇస్తే కేజీ బంగారాన్ని కొనిపెట్టి, అదే బంగారాన్ని రూ.30 లక్షల లాభంతో రూ.90 లక్షలకు అమ్మి పెడతానని హామీ ఇచ్చాడన్నారు. అతని మాటలు నమ్మిన సంతోషమ్మ ఆశ పడి కొద్ది రోజుల క్రితం తన భర్త సొంత ఇంటిని అమ్మగా వచ్చిన రూ. 48.50 లక్షలను ఏప్రిల్ 19 వ తేదిన నిందితునికి ఇచ్చేందుకు సిద్ధమయ్యింది. ఒప్పందం ప్రకారం నిందితుడు నగేష్ తాను తెచ్చుకున్న అద్దె కారులో హైదరాబాద్ నుండి బయలుదేరి కర్నూలు వచ్చారు. సంతోషమ్మ దంపతులను ఎక్కించుకొని కర్నూలు నగరంలోని సాయిబాబా ఆలయం వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ వారిని అక్కడ వేచి ఉండమని చెప్పి వారు తెచ్చిన రూ.48.50 లక్షల డబ్బుతో కూడిన బ్యాగుతో కారులో పరారయ్యాడు. అసలు విషయం తెలుసుకున్న బాధితురాలు సంతోషమ్మ తన భర్తతో కలిసి ఏప్రిల్ 21 వ తేదీ ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కర్నూలు రెండవ పట్టణం పోలీస్ స్టేషన్లో సీర్.నెంబర్ :95/2025 యు/ఎస్ 318(4) బిఎన్ఎస్ కింద నమోదు చేశారు. ఈ మేరకు సీఐ జీవి నాగరాజరావు కేసు నమోదు చేసుకుని తన సిబ్బంది రవి , మహేంద్ర తో కలిసి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి, ముద్దాయి ని హైదరాబాదు సిటిలో అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి రూ.45.91 లక్షలు రికవరీ చేశామని తెలిపారు. ఎవరైనా తక్కువ ధరకు బంగారాన్ని ఇప్పిస్తామని చెప్పినా, ఇతర కారణాల వల్ల అధిక లాభం చేకూరుస్తామని చెప్పినా నమ్మి మోసపోవద్దని ఎవరైనా అనుమానితులు ఉంటే దయచేసి పోలీసు వారికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజరావు, కర్నూలు టు టౌన్ ఎస్సై మల్లికార్జున, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు, కానిస్టేబుళ్ళు రవి కుమార్, మహేంద్ర, రంగముని , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు

# కేటాయించి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి. గిడ్డయ్య డిమాండ్**

కర్నూలు క్రీడలు ఏప్రిల్ 25 యువతరం న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి సమావేశం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవనం నందు సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి మహేష్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి. గిడ్డయ్య సీనియర్ నాయకులు కామ్రేడ్ జగన్నాథం పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లాలో వేదవతి గుండ్రేవుల గురు రాఘవేంద్ర ప్రాజెక్టులకు నిధులు కేటాయి%శీ%చి ప్రాజెక్టులను పూర్తి చేసి కర్నూలు జిల్లాలో ఆదుకోవాలని కర్నూలు నగరానికి శాశ్వతంగా త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమంతా పూర్తిగా ఎడారిగా మారకముందే ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నేత రకాల ఆందోళన చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాను పూర్తిగా విస్మరించడం స్థానిక ఎమ్మెల్యే కు ఏమైనా ప్రజల పైన ప్రేమ అభిమానం ఉంటే మీ ప్రాంతంలోని ప్రాజెక్టులకు నిధులు తీసుకురావాలని దాని ద్వారా ప్రాజెక్టులు పూర్తయితే రైతుల కు త్రాగునీరు సాగునీటీ ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకుని మెరుగైన జీవితం గడపడానికి వీలుంటుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అన్నిటిని కూడా నెరవేర్చాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కు పూనుకుంటామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సీనియర్ నాయకుడు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే జగన్నాథం మాట్లాడుతూ కర్నూల్ నగరంలోని ఇంటి స్థలంలోని ప్రతి పేదోడికి రెండు సెంట్లు ఇంటి స్థలము ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు రుణ సహాయం పేదోడికి ఇవ్వాలని ప్రతి పేదోడికి ఇంటి స్థలం వచ్చేదాకా పార్టీ శాఖ కార్యదర్శి హోర్నిశలు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ సంస్థాగతంగా నిర్మాణం చేసుకొని సభ్యత్వం పూర్తి చేసుకొని నగరంలో సిపిఐ శాఖలను నిర్మాణం చేసుకొని శాఖ మహాసభలో ఘనంగా నిర్వహించాలని ఈ శాఖ మహాసభలలో నూతన నాయకత్వాన్ని ఎన్నుకుని నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని శాఖ మహాసభల అనంతరం నగర మహాసభలు నగర మహాసభల అనంతరం జిల్లా మహాసభలు రాష్ట్ర మహాసభలకు పార్టీ కార్యకర్తలంతా సిద్ధం కావాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు అన్వర్ ఈశ్వర్ మల్లన్న బీసన్న భద్రకుమార్ సోమన్న ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసులు కౌన్సిల్స్ సభ్యులు అంజి, రాము, భారతి, సులోచనమ్మ, వెంకటేశ్వరమ్మ, రబియా, లక్ష్మి, శేషమ్మ, సోఫియా ఆశా బేగం, మున్ని దేవి భాయ్ రామాంజి బాబయ్య కుమార్ మరియు శాఖ కార్యదర్శి లు పాల్గొన్నారు.




## 27న జరిగే బి ఆర్ ఎస్

# రజతోత్సవ సభకు తరలి రావాలి

**గులాబి జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష**

**బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు**

**బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి**

**ఈ రజతోత్సవ సభ దేశ చరిత్రలోనే పెద్ద బహిరంగ సభ**

**ఊరువాడ ఉప్పెనలా కదిలిరావాలి**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: కాంగ్రెస్ పాలనకు ప్రజలు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారు,20 నెలల్లోనే కాంగ్రెస్ కు రాష్ట్రంలో ఎదురుగాలి మొదలైందిఈనెల 27 ఊరూరా గులాబీ జెండాలు ఎగురవేసి సభకు తరలిరావాలిగులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష అని ...ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన వస్తే బాగుండని ముక్తకంఠంతో కోరుకుంటున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వానికి 20 నెలల్లోనే ఎదురుగాలి మొదలైందని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, మాయదారి కాంగ్రెస్ ఎప్పుడు దిగిపోతుందని ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనలో అన్నీ వర్గాల ప్రజలు మోసపోతున్నారని పేర్కొన్నారు,పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలంతా ఆత్మగౌరవంతో బ్రతికారని కేసీఆర్ పదేళ్ళలో రైతులకు రైతుబంధు, రైతులు మరణిస్తే 5లక్షల రైతుభీమా, ఆసరా పెన్షన్లు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీళ్లు, ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులు ఇచ్చి కేసీఆర్ ప్రజలకు అండగా నిలిచారని అన్నారు,రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని 14 ఏళ్ళు పోరాటం చేసి సాధించి కేసీఆర్ పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు,మళ్లీ ప్రజలు కేసీఆర్ పాలన కోరుతున్నారని ఎన్నికలు ఎప్పుడొచ్చిన బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు,బీఆర్ఎస్ రజతోత్సవ సభ దేశాచరిత్రలోనే పెద్ద సభ అని, బీఆర్ఎస్ నాయకులు,అభిమానులు, ఊరూవాడా ఉప్పెనల కదిలి రావాలని అన్నారు.




## కమాటి కుడుముల అంకమ్మ పార్తివదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జవహర్ నాయక్





ఆత్మకూరు ఏప్రిల్ 25 యువతరం న్యూస్: ఆత్మకూరు మండలంలోని, కొట్టాల చెరువు గ్రామానికి చెందిన కుడుముల.అంకమ్మ (వయస్సు 40 సంవత్సరాలు)మృతి చెంచు గిరిజనులకు తీరని లోటు అని గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జవహర్ నాయక్ అన్నారు. కుడుముల.అంకమ్మ పార్థివ దేహానికి గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జవహర్ నాయక్ పూలమాలవేసి, నివాళులర్పించారు. గురువారం నాడు ఆత్మకూరు పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అంకమ్మ బైర్లూటి సాంఘిక సంక్షేమ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కమాటిగా పనిచేసేదని, ఎండాకాలం సెలవులు ఇవ్వడంతో సొంత గ్రామం కొట్టాల చెరువు కు పోవటం జరిగిందని.అంకమ్మ తొమ్మిదో నెల గర్భవతి ఈరోజు తెల్లవారు ఝూమున స్ట్రోక్ రావటంతో ఆత్మకూరు ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకొని పోవటం జరిగింది.అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు.అంకమ్మకు భర్త రాజు,కుమారుడు దరగయ్య (16 సంవత్సరాలు),కుమార్తె ధరణి (15 సంవత్సరాలు) ఉన్నారు.అంకమ్మ మృతి చెంచు గిరిజనులకు తీరని లోటు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. అధికారులు వెంటనే స్పందించి అంత్యక్రియలు ఖర్చులకు గాను 25 వేల రూపాయలు, మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమెకు వచ్చేటటువంటి డబ్బులు చెల్లించాలని, కుటుంబములో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## అమాయక ప్రజలపై ఉగ్రవాదుల దాడి బాధాకరం

**ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు**



దేవనకొండ ఏప్రిల్ 25 యువతరం న్యూస్: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రికులపై జరిగిన ఉగ్రదాడిని దేవనకొండ గ్రామానికి చెందిన ఉచ్చిరప్ప, రఘునాథ్, బంగి రవీంద్ర, విజయ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ ఆవరణంలో సమావేశం నిర్వహించి మృతి చెందిన వారికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన ఈ ఉగ్రదాడి అత్యంత హేయమైనదని, దీనిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నిర్మూలించి, అభివృద్ధి వైపు నడిపిస్తున్న తరుణంలో ఈ దాడి జరగడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుత వాతావరణానికి భంగం కలిగించే ఇలాంటి ప్రయత్నాలను ఉపేక్షించరాదని అన్నారు.ఇటువంటి క్లిష్ట సమయంలో దేశమంతా ఐక్యంగా నిలబడి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**ఎస్ఐ జయశంకర్**

కొత్తపల్లి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి అని వాహనదారులు ఎస్ఐ ఆర్ జయశేఖర్ సూచించారు. ఆయన శుక్రవారం కొత్తపల్లి మండల కేంద్రం సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో బైకులపై వెలుతున్న యువకులకు, వాహనదారులకు హెల్మెట్ ధరించకుండా వాహనం నడపడం చట్టరిత్య నేరమన్నారు. అదేవిధంగా ఇతర వాహన దారులు లైసెన్స్, ధృవపత్రాలు లేకుండా నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న 15 మంది వాహనదారులకు రూ.2800 జరిమాన విధించామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## పత్తికొండకు వెంటనే స్పెషల్ బస్సు నడపాలి

**- డివైఎఫ్ఐ డిమాండ్**



కర్నూలు వ్యవసాయం ఏప్రిల్ 25 యువతరం న్యూస్: కర్నూల్ నగరం నుండి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు ఏపీఆర్జెసీ పరీక్ష ఉండడం ద్వారా ప్రజలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున నగరంలోని అన్ని పరీక్ష కేంద్రాలకు ఉదయం చేరుకున్నారు. మధ్యాహ్నం నుండి రిటర్న్ వెళ్లడానికి బస్సు లేకపోవడంతో బస్టాండు లోపలికి బస్సులు రాకముందే పెద్ద ఎత్తున బస్సులకు ప్రజలు ఎగబడుతున్న ఆర్టీసీ డిపో మేనేజర్ గాని ఆర్ఎం గాని ప్రజల రద్దీని దృష్టిలో పెట్టుకొని సర్వీసులు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అగేస్ ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణమే ఏపీఆర్జేసీ పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమ్మే స్థానాలకు చేరుకోవడానికి బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రయాణికులు అందరినీ తీసుకువచ్చి ఆర్ ఎం కార్యాలయం ముందు కూర్చోవలసి వస్తుందని హెచ్చరించారు.

## ఎస్ పేరేములలో పడకేసిన పారిశుద్ధ్యం



వెల్దుర్తి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: వెల్దుర్తి మండలంలోని ఎస్ పేరేముల గ్రామంలో అపరిశుభ్రత వాతావరణము వల్ల దోమల బెడద ఎక్కువగా ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా మురికి కాలువలను కూడా శుభ్రం చేయించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## ఆమడగూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట చలివేంద్రం ప్రారంభం

### చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి తహసిల్దార్ రామనాథ్ రెడ్డి



అమడగూరు ఏప్రిల్ 25 యువతరం న్యూస్: ఆమడగూరు, మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం తహసిల్దార్ రామ్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. తొలిత చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామనాథరెడ్డి మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా ప్రజలు, తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, వృద్ధులు, వికలాంగులు సమస్యలు పరిష్కారం కోసం వచ్చే ప్రజల సౌకర్యం కోసం తాసిల్దార్ కార్యాలయం ఎదుట చలివేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యంగా ఎండలు తీవ్రత దృష్ట్యా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థ కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మండలంలో వివిధ సమస్యల కోసం వచ్చే ప్రజలు వేషవి దృష్ట్యా త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల దాహార్తి కోసం తాసిల్దార్ కార్యాలయం ఎదుటే చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మండల ప్రజలు, చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రామ్నాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మహేశ్వర్ రెడ్డి, రెవిన్యూ అధికారి రామకృష్ణారెడ్డి, విఆర్వోలు స్వామి, హరి, లక్ష్మీ నర్సప్ప, రెవెన్యూ సిబ్బంది, వీఆర్ఏలు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవసందర్భంగా ర్యాలీ






అమడగూరు ఏప్రిల్ 25 యువతరం న్యూస్: ఆమడగూరు మండల కేంద్రంలోని ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని మోన ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పురువీదుల గుండా ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. దోమ కుట్టకూడదు , వేపాకు పొగ, దోమలకు సెగ అను నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో మానవహారం ఏర్పాటు చేసి మలేరియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మోనా మాట్లాడుతూ మలేరియా నిర్మూలనకు దోమతెరలు తప్పనిసరిగా వాడాలన్నారు. ఇంటి ఆవరణంలో , నేటి కుళాయిల దగ్గర నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇంటి చుట్టుపక్కల పనికిరాని చెత్తాచెదరం ఉంచకుండా ఊరు చివర బయట వెయ్యాలని వైద్యాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని అపర్ణ, సిహెచ్ఓ పక్రుద్దీన్, హెల్త్ అసిస్టెంట్ ఎల్టి గాయత్రి, ఫార్మసిస్ట్ ఆశాస్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతిపత్రం



అమడగూరు ఏప్రిల్ 25 యువతరం న్యూస్: ఓబుల దేవర చెరువు మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశిల్దార్ గారికి. వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు. లక్ష్మీనారాయణ. వివి రమణ మాట్లాడుతూ. పేదలకు ఇండ్లు స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామంలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని ఎన్నికలలో వాగ్దానం చేసినది కానీ ఇంతవరకు నెరవేర్చలేదు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 30 లక్షల 60వేలమంది లబ్ధిదారులను గుర్తించి ఇండ్లు కట్టించి ఇంటి తాళం చేతికి ఇస్తామని చెప్పి మొదటి విడత లో 15 లక్షల 70 వేల మందికి రెండవ విడత లో 12 లక్షల 60 వేల మందికి మిగిలిన వారికి మూడవ విడతలో ఇస్తామని చెప్పి ఐదు సంవత్సరా లో ఒక లక్ష 50వేల ఇండ్లు పూర్తి చేశామని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నారు పేదలందరికీ ఇండ్లు కావాలంటే 30 సంవత్సరాల పైన పడుతుంది టిడిపి వైసిపి ప్రభుత్వాలు ఇండ్లు ఇళ్ల స్థలాలు పేరు చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేస్తున్నారని సిపిఎం పార్టీగా తెలియజేస్తున్నాము ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో పేదలందరినీ ఐక్యం చేసి పోరాటాలు చేఫడుతామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ కుళ్లాయప్ప.అంజి. శేఖర. వెంకటేష్. సాయి లీల. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠం లో బంగారు పల్లకి లో మృత్తికా బృందావనం ఊరేగింపు



మంత్రాలయం ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో శుక్రవారం ద్వాదశి పురస్కరించుకొని శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం అర్చకులు కపిల్ స్వామి, సహాయ పీఆర్వో హొన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాకారంలో ఘనంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్, సెక్యూరిటీ సూపర్వైజర్స్, సెక్యూరిటీ నాగేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో పెహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జ్ బి లక్ష్మన్న




మంత్రాలయం ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గం లో మూడు రోజులపాటు ఉగ్ర వాదుల దుశ్చర్యను దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మొదటిరోజు కౌతాళం మండలంలో తోవి గ్రామంలో జనసేన పార్టీ జెండాను అవనతనం చేయడం జరిగింది క్యాండిల్స్ ర్యాలీ చేయడం జరిగింది , రెండవ రోజు కోసిగి మండలం కోసిగిలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ఫ్లెక్సీ వెనకాల నిల్చుని మౌనంగా ర్యాలీ చేయడం జరిగింది. మూడోరోజు మంత్రాలయం మండలంలో మంత్రాలయంలో శిబిరంలో మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బి లక్ష్మన్న ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టడం జరిగింది. మౌనదీక్ష తదనంతరం బి లక్ష్మన్న మాట్లాడుతూ, ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించేందుకు అంతా ఏకతాటి పైకి రావాలని లక్ష్మన్న పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా ఉగ్రవాదం పై గళం విప్పాల్సిన సమయం వచ్చిందని, ఉగ్రవాదం ఎక్కడ ఉన్నా కూకటి వేళ్ళతో పెకలించాల్సిన సమయం ఆసన్నమైందని లక్ష్మన్న అన్నారు. దేశంలో ఎంతో ఐకమత్యంగా ఉన్న హిందువులు ముస్లింల మధ్య గొడవలు రాజే సే%శీ%దుకు ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయి. పెహల్గామ్ లో ఘటన అత్యంత కిరాతకమైన చర్య అని లక్ష్మన్న తెలిపారు. ఇలాంటి అమానవీయ పరిస్థితుల్లో దేశ ప్రజలంతా ఒకే మాటపై ఒకే ఏకతాటిపైకి రావాలి అని మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ లక్ష్మన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, పరసాని నరసింహులు, రవిచంద్ర, రఘు, దీన్నె భీమయ్య, గాలి రఘు, ఆలీ భాష, బసవయ్య, చెన్నారెడ్డి, రాఖీ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో పొగాకు పంట దగ్ధం

### సుమారు 10 లక్షల రూపాయలు ఆస్తి నష్టం : రైతు ఆకుల వెంకటేశ్వర్లు





పాములపాడు 25 యువతరం న్యూస్ న్యూస్: పాములపాడు మండలంలో ఇస్కాల గ్రామం లో పొగాకు షెడ్డు దగ్గర 5 ఎకరాలు నిల్వ చేసి ఉంచారు రైతు ఆకుల వెంకటేశ్వర్లు. పొగాకు ను దానిని మార్కెట్ కి తీసుకు వెల్దాము అనేసరికి ఎండ తీవ్రత కు పొగాకు పంట వేడిమి గాలులకు, చెలరేగి. పెద్ద పెద్ద మంటలు చెలరేగి పొగాకు మొత్తం కాళీ, బూడిద అయ్యింది. మంటలు ఆర్పే లోపు ఉన్నదంతా కాళీ బూడిద అయినది. అంతేకాకుండా మంటలు ఆర్పే సమయంలో ఒకరికి కాలు కొంచం మంటలో కాలింది. రైతు సుమారు 5 ఎకరాలు సాగుచేసుకొని చేతికి వచ్చిన పంటను ఇలా బూడిద అయిపోతు ఉంటే. చూసి ఏమి చేయలేక దిక్కు తోచని స్థితి లో ఉండిపోయాడు. రైతు వెంకటేశ్వర్లు సుమారు 15 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని. బోరున విలపించారు. కావున ప్రభుత్వం అధికారులు తక్షణమే రైతు కి నష్ట పరిహారం ఇప్పించాలని కోరడమైనది. రైతు మరియు ఇస్కాల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.

## మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి



గంపలగూడెం ఏప్రిల్ 25 యువతరం న్యూస్: గంపలగూడెం మండలం లింగాల గ్రామం సిరివేరి రమేష్ టైలర్స్ మరణించడం జరిగింది. గంపలగూడెం మండలం టైలర్స్ యూనియన్ లో ఒక సభ్యుడు టిడిపి పార్టీలో ఓ మంచి నాయకుడు కొనుక్కోటి శ్రీనివాసరావు అభిమాని ఈ గ్రామంలో టిడిపి పార్టీకి ఎమ్మెల్యే ని గౌరవించుకుంటూ ఎమ్మెల్యే అభిమానిగా రమేష్ టైలర్ మరణించారు. కానీ నిరుపేదలు రమేష్ కు ఇద్దరు పిల్లలు ప్రభుత్వ సహకారం, ఎమ్మెల్యే సహకారం కావాలని అక్కడ గ్రామ టిడిపి పార్టీ అభిమానులు తెలియజేశారు. టైలరింగ్ యూనియన్ అభిమానులు కూడా ప్రభుత్వం నుంచి సహకారం రావాలని తెలియజేశారు. లింగాల గ్రామ ప్రజలు రమేష్ టైలర్ నిరుపేదవాడని రమేష్ ప్రభుత్వ నుంచి మన ఎమ్మెల్యే సహకారం కావాలని గుడిపూడి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా కందులు కొనుగోలు చేయాలి

### జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్



కొత్తపల్లి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: గ్రామాల్లోని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మార్క్ ఫెడ్ ద్వారా త్వరగా కందులు కొనుగోలు పూర్తి చేయాలని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మార్క్ ఫెడ్ సిబ్బందికి సూచించారు . ఆయన శుక్రవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో కంది పంట కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా కంది పంట కొనుగోలుకు ఉండవలసిన నాణ్యత ప్రమాణాలను మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ హరినాథ్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జనవరి 21 నుంచి ఈనెల 22 వరకు మార్కుపేడ్ ద్వారా 28 కొనుగోలు కేంద్రాల ద్వారా 6,550 టన్నులు కనీస మద్దతు ధర రూ.7550 కందులు కొనుగోలు జరిగిందన్నారు. ఆత్మకూరు నందికొట్కూరు డివిజన్లో చాలామంది రైతుల పంట కోతలు జరుగుతున్నాయని మార్కెట్ ధర తక్కువగా ఉండడంతో కొనుగోలు గడువు మే 30 వరకు పెంచామన్నారు. గ్రామంలో మద్దతు ధర కొరకు ఇంకా రిజిస్టర్ చేసుకొని రైతులు త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలని రైతు సేవ కేంద్ర సిబ్బందికి సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ, ఆత్మకూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి కే మహేష్, ఎంపీపీ కుసుమలత, గ్రామ సర్పంచ్ శోభలత, మార్క్ ఫెడ్ బ్రాంచ్ మేనేజర్ తోట నవీన్,రైతు సేవ సిబ్బంది మార్క్ ఫైడ్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హంద్రీ నీవా ద్వారా పూర్తి స్థాయిలో సాగు నీరు అందించాలి

### రైతు సంఘం మండల కార్యదర్శి సూరి



దేవనకొండ ఏప్రిల్ 25 యువతరం న్యూస్: దేవనకొండ మండలానికి సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం దేవన మండల కార్యదర్శి కోటకొండ %ు%. సూరి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గుడిమరాళ్ళ లో రైతు లతో సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సంద్భంగా సూరి మాట్లాడుతూ ఈ ప్రాంతం కరువు కు నిలయమైనది . పాలకుల నిర్లక్యం వల్ల ఈ ప్రాంతానికి నిత్యం అన్యాయం జరుగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలి అని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర, అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఆందోళనచేయడం జరిగిందిందని అయన తెలిపారు హంద్రీ నీవా కు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు పొలాలకు సాగునీరు అందించాలి , అదేవిధంగా భానుకుంట చెరువు , గుడిమిరాళ్ల, నిమ్మల బండ, తుమ్మలచెరువు, బంటుపల్లి, అనుకుంట చెరువు, చెల్లెలు చెలిమిల, బండపల్లి చెరువు, కోటకొండ చిన్నోని చెరువు మాచాపురం చెరువు, హంద్రీనీవా ద్వారా నింపాలి దీనికి అవసరం అయిన నిధులు ఇచ్చి పూర్తి చేయాలని ప్రభు త్వానికి విజ్ఞాప్తి చేశారు. సాగు నీరు ఈ ప్రాంతానికి రావాలంటే రాజకీయాలకు అతీతంగా రైతు లందరిని ఐక్యంచేసీ పోరాడాల్సిన అవసరం ఉన్నది అని తెలిపారు సంత కాల సేకరణ. ఉద్యమం ప్రారంభం మాత్రమే అని ఆయన తెలిపారు రాబోయే కాలంలో సాగునీరు సాధించుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పోరాట కార్యక్రమానికి ప్రజలందరూ రైతులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నదని ఆయన అన్నారు ఈ కార్య క్రమం లో కృష్ణ, కౌలుట్ల రామాంజనేయులు, ప్రభాకరు, అనిల్ కుమార్,మరియు రైతులు పెద్దఎత్తునపాల్గోన్నారు.

## రీ సర్వే గ్రామసభ - అవగాహన ర్యాలీ

### రీ- సర్వే లో అధికారులు భాగస్వామ్యులు కావాలి : తహసీల్దార్ ఈశ్వరయ్య




లింగాల ఏప్రిల్ 25 యువతరం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో అధికారులు భాగస్వామ్యులు కావాలని తహసిల్దార్ ఈశ్వరయ్య అన్నారు. మండల పరిధిలోని చిన్న కూడల గ్రామంలో రీ సర్వే కార్యక్రమం పైన అవగాహన ర్యాలీని శుక్రవారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెబ్ ల్యాండ్ నమోదైన వారిలో ఎవరైనా మరణించినచో వారి కుటుంబీకుల పేరు నమోదు చేసుకొనుటకు భూములు కొనుగోలు చేసుకొనుటకు వారి పేరు మార్చు కొనేందుకు ఐదుగురు ప్రత్యేక రెవెన్యూ అధికారులను నియమించామన్నారు. సంబంధిత రైతులు భూ సమస్యలపై అధికారులను సంప్రదించవచ్చు అన్నారు. భూ రికార్డుల స్వచ్ఛీకరణకు అధికారులు రైతులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు పార్వతి రైతులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





గుత్తి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: గుత్తి మరియు గుత్తి ఫోర్ట్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర్ ఐ హాస్పిటల్ మరియు లయన్ డాక్టర్ యం. విరుపాక్షి రెడ్డి విడిజి1 లయన్స్ క్లబ్ ఆఫ్ గుత్తి 316జె సహకారంతో గురువారం గుత్తి పట్టణంలోని స్థానిక విరుపాక్ష రెడ్డి ఫంక్షన్ హాలు నందు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమం ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 3గంటల వరకు రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు.. గుత్తి నలుమూలల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు.. ఇందులో మొత్తం 250మంది ప్రజలు నమోదు చేసుకోగా 75మందిని కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు.. వీరిని బెంగళూరు శంకర్ ఐ కంటి హాస్పిటల్కి తీసుకెళ్లి కంటి ఆపరేషన్లు చేసి సురక్షితంగా ఇంటికి పంపుతారు.. గత నెలలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి కళ్ళ అద్దాలు ఉచితంగా అందజేశారు..అనంతరం ప్రజలందరికి అన్నదానం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో లయన్ టి. శ్రీనివాసులు ప్రెసిడెంట్ లయన్స్ క్లబ్ గుత్తి, లయన్ వెంకప్ప ప్రెసిడెంట్ గుత్తి ఫోర్ట్ లయన్స్ క్లబ్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చిరుతపల్లి ఆశ్రమ పాఠశాల నిర్మాణపు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### పాత వసతి గృహం నుండి విద్యార్థులను షిఫ్ట్ చేయాలని కలెక్టర్ ని కోరిన మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి


### శిదిలావస్తు లో ఉన్న భవనం లో బాలికలను పెట్టడం ప్రమాదం



ములుగు ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: చిరుత పల్లి -2 బాలికల ఆశ్రమ పాఠశాల పూర్తిగా శిదిలావస్తుకు చేరుకోవడం తో పై కప్పు ఊడి పిల్లల నెత్తిమీద పడుతోందనే విషయాన్నీ సర్పంచి ఫిర్యాదు లు, మీడియా కథనాలు రావడం తో కలెక్టర్ స్పందించారు,శుక్రవారం చిరుతపల్లి గ్రామానికి వచ్చి భవన నిర్మాణం పనులు పరిశీలించారు, వీలైనంత త్వరగా నిర్మాణం పనులు పూర్తి చేయాలనీ ఏఈ ని ఆదేశించారు, మే మొదటి వారం కల్లా ఎటువంటి పెండింగ్ పనులు ఉండొద్దు అన్నారు,ఆదివాసీ, గిరిజన విద్యను, ఆరోగ్యాన్ని బాగు చేయడం లో ఎటువంటి అలసత్వం ఉండదన్నారు, చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తామని గ్రామస్థలకు వివరించారు, గిరిజన విద్యను బాగుచేయుటకు తాను కట్టుబడి ఉన్నాని కలెక్టర్ దివాకరా టి ఎస్ తెలిపారు,వచ్చే విద్యా సంవత్సరానికి నూతన భవనం లోనే అన్ని సౌకర్యాలు కల్పించుతామని అన్నారు,పాత భవనం నుండీ బాలికలను కొత్త భవనం లోకి మారుస్తామని చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి , ఎంపీడి ఓ రాజేంద్ర ప్రసాద్ , తహసీల్దార్ రాజయ్య, డిటి మహేందర్, గ్రామస్తులు ఇర్ప బాబు, రాంకుమార్, నారాయణ, మహేష్, రాంబాబు పాల్గొన్నారు.

## సంగమేశ్వరుని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్





కొత్తపల్లి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: సప్తనదుల సంగమేశ్వర పుణ్యక్షేత్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ముందుగా ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేప దారు శివలింగానికి జలాభిషేకం పుష్పార్చన కుంకుమార్చన వంటి విశేష పూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయ ప్రాంగణంలోని దేవతామూర్తులను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ విశిష్టత గురించి పురోహితులు ఆయనకు వివరించారు. వీరి వెంట కొత్తపల్లి తహసిల్దార్ ఉమారాణి, డిప్యూటీ తాసిల్దార్లు పెద్దన్న, అరుణ, వీఆర్వోలు వేణుగోపాల్, వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

# కర్నూలు ముజఫర్ నగర్ లో
# విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు







**అనుమానితుల ఇళ్ళలో తనిఖీలు**


**అల్లర్లు,గొడవల జోలికి వెళ్ళకండి**

**చట్టవ్యతిరేక కార్యకలపాలకు**

**దూరంగా ఉండండి**

కర్నూల్ క్రైమ్ ఏప్రిల్ 25 యువతరం న్యూస్: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై కర్నూలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లా గా తీర్చిదిదాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ , ఆర్ముడు పోలీసులు బృందాలుగా ఏర్పడి కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజఫర్ నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్, సమస్యాత్మక వ్యక్తుల ఇళ్ళను మొదలగు వారి ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. డ్రోన్ కెమెరాతో గట్టి నిఘా ఉంచారు.ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 19 బైక్‌లు, 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ముజఫర్ నగర్ ప్రజలతో కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ గారు సమావేశం నిర్వహించారు. నేరాల అదుపునకు ప్రజల సహకారం అందించాలన్నారు. ఎవరూ చట్ట వ్యతిరేక కార్యక్రమాల జోలికి వెళ్ళకూడదని, నేరాలు చేసే వారి గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్ల పై పీడీ యాక్ట్, జిల్లా బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ తనిఖీలలో కర్నూల్ పట్టణ సిఐలు మధు సుధన్ గౌడ్ , మన్సురుద్దీన్, శ్రీధర్ , నాగశేఖర్ మరియు ఎస్ఐలు, 15 మంది స్పెషల్ పార్టీ బృందాలు, డ్రోన్ కెమెరా మరియు హోంగార్డులు మొత్తం 100 మంది పోలీసులతో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

## కర్నూలు జిల్లాలోని నూతనంగా ఏర్పాటుచేసిన
## డి. వి. ఎం సి. (డిస్టిక్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీ)



కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీకి నందు దేవావత్ మధు నాయక్ కు సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. కర్నూలు డిస్ట్రిక్ట్ కలెక్టర్ మరియు పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితమ్మ ధన్యవాదాలు తెలుపుతూ మధు నాయక్ డిస్టిక్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీలో ఎస్టి సుగాలి సంబంధించి మధు నాయక్ కు సెలక్షన్ చేయడం ఆనందంగా భావించి కర్నూలు నగరం నందు (బంజారా ధర్మసేన) కార్యాలయంలోని మధు నాయక్ కు శాలువా కప్పి పూలదండతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది బంజారా ధర్మసేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రాజారాం నాయక్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన సమస్యలు ఉంటే తన వంతు బాధ్యతగా . నిజాయితీగా పనిచేస్తానని . మధు నాయక్ మాట్లాడడం జరిగింది. రాజారాం నాయక్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా లోని. ఎస్సీ ఎస్టీలు వెనుకబడి ఉన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే. బెనిఫిట్స్ ఏవైతే ఉన్నాయో ప్రభుత్వానికి ప్రజలకు మధ్యలో ఉంటూ వెనుకబడిన ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వ పథకాలు సరిగా అందచేసేటట్లు ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి పాటుపడాలని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేటట్లు కృషి చేయాలని మధు నాయక్ కోరడం జరిగింది. అనంతరం మిఠాయిలు తినిపించుకుని ఆనందంగా మధుర్ నాయక్ కు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కార్యక్రమంలో రాజారాం రత్నావత్, అధ్యక్షులు బంజారా ధర్మసేన మిడుతూరు రాజు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్. టి ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు కర్నూలు దేవవరం సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు బడే సాహెబ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గామ్ లో భారతీయులపై
# దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

భారత దేశ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని రూపుమాపి,శాంతిని నేలకోల్పాలి

ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన

కర్నూలు టౌన్ ఏప్రిల్ 25 యువతరం న్యూస్: పహాల్గామ్ లో భారతీయులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి నాగార్జున, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు భూపాల్ లు డిమాండ్ చేశారు. గురువారం రాయలసీమ యూనివర్సిటీ ముఖద్వారం ముందు కొవ్వొత్తుల ప్రదర్శనత సంఘీభావం తెలియజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిన పహాల్గామ్ లో ప్రకృతి ఒడిలో సేద తీరుతున్న భారతీయులపై ఉగ్ర మూకలు జరిపిన నరమేధ కాల్పుల్లో అధిక సంఖ్యలో భారతీయులు ప్రాణాలు విడిచారని, ఈ సంఘటన యావత్ ప్రపంచాన్ని కుదిపేసే అంశంగా భావించడం జరుగుతుందని వారు విచారం వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి పేరుతో ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి ఉన్నప్పటికీ కూడా, ఐక్యరాజ్యసమితిని లెక్క చేయకుండా పాకిస్తాన్ దేశం ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని ధ్వజమెత్తారు. భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఉన్నప్పటికీ కూడా, పాకిస్తానీ దుర్బుద్ధిని ప్రదర్శిస్తూ, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే ఉగ్రవాదులను ప్రోత్సహించడం దుర్మార్గమైనటువంటి చర్యగా భావించడం జరుగుతుందని అన్నారు. నిత్యం భారత్ సరిహద్దు ప్రాంతాల్లో మరిముఖ్యంగా కాశ్మీర్ లాంటి వివాదాస్పదమైనటువంటి ప్రాంతాల్లో నేటికీ కూడా అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని, భారతీయులు బిక్కు బిక్కుమంటూ బ్రతుకీడుస్తున్నారని, భయమే వారి పాలిట శాపమైందని అన్నారు. కావున ఇప్పటికైనా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి దేశాలు సైతం పాకిస్తాన్ ను దోషిగా నిలబెట్టేందుకు ప్రపంచ దేశాలు స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.విజయ కుమార్ నాయుడు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మద్దిలేటి, మౌలాలి, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విద్యార్థులను మార్కుల యంత్రాలుగా మార్చకండి

ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు లక్ష్మీరాజా

బద్వేలు ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజ్ నందు విద్యార్థులు -మార్కుల యంత్రాలు -విలువలు అనే అంశం మీద ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బి లక్ష్మీరాజ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బి లక్ష్మీరాజా ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ వీర సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నం ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకురాలిపై ఓ విద్యార్థి చెప్పుతో దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రుల పైన సమాజం పైన ఉపాధ్యాయ అధ్యాపకుల పైన ఉంది అని తెలిపారు. విద్యార్థులను మార్కుల యంత్రాలుగా చూడటం వలన తయారు చేయటం వలన ఈ సమాజానికి ఈ దేశానికి ఉపయోగం ఉండదన్నారు. సమాజ మార్పు కోసం సమాజంలో జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకొని సమ సమాజం నిర్మించుటలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యార్థుల తల్లిదండ్రుల తర్వాత గురువు నిరంతరం శ్రమిస్తాడు అన్నది నగ్న సత్యం. అయితే ఇటీవల కాలంలో స్వల్ప దండనలకు కూడా విద్యార్థుల తల్లిదండ్రులు జోక్యం చేసుకొని గురువులపై దాడులకు తెగబడమనేది సమాజాన్ని అట్టడుగుకు తీసుకు వెళ్లేలా కనిపిస్తుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను మార్కుల యంత్రాలుగా చూసి వారికి వచ్చిన మార్కులను ఇతర విద్యార్థులకు వచ్చిన మార్కులతో పోల్చుకుంటూ మరిన్ని మార్పులు తెచ్చుకోవాలని తల్లిదండ్రులు తీవ్రంగా విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. అలాగే ప్రస్తుతం విద్యార్థుల బోధనాంశాలలో నీతి కథలు మారల్ పీరియడ్స్ లాంగ్వేజ్ లలో విద్యార్థుల నిజ జీవితానికి అవసరమైన పాఠ్యాంశాలు లేకపోవడం ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఒక లోపంగా కనిపిస్తున్నది. ఉపాధ్యాయులకు అధ్యాపకులకు విద్యార్థులు పైన ఎలాంటి ద్వేషంతో శత్రుత్వంతో కానీ ఉండరని వారిని సరైన మార్గంలో నడపాలి అన్నదే గురువుల లక్ష్యంగా పనిచేస్తారు తప్ప మరో ప్రయోజనం వారి నుండి కోరుకోరని తెలిపారు. అందుకోసం సమాజంలో విద్యార్థులను మార్కుల యంత్రాలుగా కాకుండా నైతిక విలువలు పెంపొందించుకోవటానికి పెద్దల పట్ల గురువుల పట్ల వినయ విధేయతలతో ఉండటం తల్లిదండ్రులను గౌరవించడం పాఠశాల స్థాయి నుండి విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఉన్నత పాఠశాల స్థాయి నుండి ఇంటర్మీడియట్ డిగ్రీ ఇంజనీరింగ్ మెడికల్ తదితర కళాశాల యందు సైకలాజిస్టులను నియమించి ఎప్పటికప్పుడు విద్యార్థులలో వస్తున్న పరిణామాలను గుర్తించి వారిని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఏపీటీఎఫ్1938 జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి కృష్ణారెడ్డి నాయకులు నరసింహులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులకు అన్ని స్థాయిలలో సదస్సులు నిర్వహించి వారిలో సామాజిక చైతన్యాన్ని పెద్దలు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని పాఠశాల స్థాయి నుంచి పెంపొందించేలా కృషి చేస్తామని తెలిపారు.



## విశ్వ భారతి మెడికల్ కాలేజ్ లో
## విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ జరపాలి


**కళాశాల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**



కర్నూలు రూరల్ ఏప్రిల్ 25 యువతరం న్యూస్: మెడికల్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ ధనమే ధ్యేయంగా నడుపుతున్న విశ్వ భారతి మెడికల్ కళాశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాలపై విచారణ జరపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా అధ్యక్షుడు అఖండ డిమాండ్ చేశారు. కర్నూల్ పట్టణంలో గోకారి భవన్ నందు మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెంచికలపాడు లో ఉన్నటువంటి విశ్వభారతి మెడికల్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ చదువుతున్న హన్సిక అమ్మాయి బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యయత్నం చేసుకున్నారు. ప్రస్తుతం అమ్మాయి ఐసీలు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ చికిత్స పొందుతుందని అన్నారు. ఆత్మహత్య ప్రయత్నానికి ఫీజుల పేరుతో, పరీక్షల విషయంపై మానసిక ఒత్తిడికి గురి చేయడం కారణంగానే ఆత్మహత్య ప్రయత్నం చేసుకుందనే అన్నారు. విశ్వభారతి మెడికల్ కాలేజ్ యాజమాన్యం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని బయటకు పోనివ్వకుండా విద్యార్థినీయులను భయభ్రాంతులకు గురదు చేస్తున్నారని అన్నారు. కావున అధికారులు స్పందించి విచారణ జరిపి తక్షణమే విశ్వ భారతి మెడికల్ కళాశాల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, నగర అధ్యక్షుడు దామోదర్, నాయకులు సాయి, రమేష్, విజయ్, ఉసేని మొదలైన వారు పాల్గొన్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ లో
## మార్కుల పర్సెంటేజ్ ను తొలగించాలి

**కలెక్టరేట్ ఎదుట ఎదురుగా నిరసన తెలిపిన నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయులు**



కర్నూలు విద్య ఏప్రిల్ 25 యువతరం న్యూస్: కూటమి ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో మార్క్బ పర్సంటేజ్ ను వెంటనే తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ,ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అవినాష్ శెట్టి, జిల్లా అధ్యక్షుడు చిన్న సుంకన్నలు మీడియాతో మాట్లాడారు. ప్రైమరీ అప్పర్,ప్రైమరీ స్కూళ్ల లలో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను సైతం యుజిడిపిడి చేసినవారికి పీఈటీలగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 2025 డీఎస్సీ నోటిఫికేషన్ లో ప్రతి మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలకు పిఈటిలను డీఎస్సీ ద్వారా నియమించాలి కోరారు. ప్రొఫెషనల్ కోర్సులో పర్సంటేజ్ శాతాన్ని తీసుకొని డీఎస్సీలో అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో మరిన్ని ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయులు వినోద్, నరసింహ, నాగన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీఆర్వో వెంకటనారాయణమ్మను, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

## పత్రికల కార్యాలయాలపై దాడులు ఆపాలి


భయానక వాతావరణ సృష్టించడానికె పత్రికలపై దాడులు



కర్నూల్ కలెక్టరేట్ ఏప్రిల్ 25 యువతరం న్యూస్: పత్రికల కార్యాలయాలపై, జర్నలిస్టులపై దాడులు కేసులు ఆపాలని సీనియర్ జర్నలిస్టు లు మీసాల రామస్వామి, శ్రీనివాసులు, రవి రాఘవేంద్రాలు కోరారు. శుక్రవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మను కలిసి పత్రికల కార్యాలయాలపై దాడులు ఆపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు లు మీసాల రామస్వామి, శ్రీను రవి రాఘవేంద్రాలు మాట్లాడుతూ పత్రికల మనుగడకు ప్రమాదం ఏర్పడితే సమాజంలో ప్రజల అశాంతి గురయ్యే ప్రమాదం ఉందని, అటు ప్రభుత్వ అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు ప్రజల పట్ల అహంకార భావాన్ని, అవినీతిని ఎత్తిచూపే పత్రికలపై దాడులు చేయడం పత్రిక స్వేచ్ఛను అరించినట్లేనన్నారు. పత్రికల్లో ప్రచురితమైన వార్తలతో ఎవరికైనా తమ పరువు నష్టానికి భంగం వాటిల్లితే కోర్టుల తో శిక్షలు విజింతాలే తప్ప దాడులు చేయడం భయానక వాతావరణం సృష్టించడానికి నన్నారు. ఈ కార్య క్రమంలో జర్నలిస్టులు రంగా సురేష్ రవి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల స్కూల్ ఫస్ట్ మార్కులు
## సాధించిన బి కే ఎస్ ఎస్ సి కాలనీకి చెందిన రాకెట్ల సాహిత





YOUR MARKSHEET
AP SSC Results 2025

| PERSONAL DETAILS | | | |
|---|---|---|---|
| Roll Number | 2525118885 | | |
| Candidate's Name | RAKETLA SAHITHI | | |
| **MARKS DETAILS** | | | |
| SUBJECT | MARKS | FLAG | RESULT |
| First Language | 97 | | P |
| Second Language | 90 | | P |
| Third Language | 91 | | P |
| Mathematics | 98 | | P |
| Science | 95 | | P |
| Social Studies | 90 | | P |
| Optional Language | | | |
| **FINAL RESULT** | | | |
| Grand Total | 561 | | |
| Result | FIRST DIVISION | | |

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 25 యువతరం న్యూస్: బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని న్యూ ఎస్సీ కాలనీకి చెందిన రాకెట్ల సాహితీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉరవకొండ స్కూల్ ఫస్ట్ 561 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. సాహితీ తండ్రి విజయ్ కుమారు 2 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించారు తల్లి వరలక్ష్మి ఒక ప్రైవేటు హాస్పిటల్లో వర్కర్ గా పని చేస్తున్నది తాత రాకెట్ల చిన్న గంగన్న పంచాయితీ వర్కర్ గా సాహితీకి అన్ని రకాల సహకారం అందించారు. ఏపీ గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో రాకెట్ల సాహితీని అభినందిస్తూ కేకును గ్రామ సర్పంచ్ ఏ పార్వతి సిపిఎం మండల కార్యదర్శి ఆర్ పుల్లయప్ప సిఐటియు మండల కార్యదర్శి సి నాగేంద్ర పంచాయతీ వర్కర్ల యూనియన్ నాయకులు ఎర్రకొండప్ప ఎర్రి నాగప్ప నాగరాజు నాగేంద్ర బాలప్ప వెంకటలక్ష్మి లక్ష్మీదేవి పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# మేడే జయప్రదం చేయండి

బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్



బద్వేలు ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: మేడే జయప్రదం చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది . ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ మే ఒకటవ తారీఖున జరగబోయే కార్మిక దినోత్సవాన్ని బద్వేల్ పట్టణంలో ఒక పండగ వాతావరణాన్ని తీసుకురావాలని కార్మికులకు పిలుపునిచ్చారు సుప్రీం కోర్ట్ నిర్ణయాల మేరకు కనీస వేతనం అమలు చేసి ఇప్పుడు ఉన్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం 36వేల రూపాయలు ఇవ్వాలని ఆప్కోస్ విధానాన్ని అదేవిధంగా కొనసాగించాలని లేకపోతే దానికి మెరుగైన విధానం తీసుకురావాలని వారు అన్నారు మున్సిపాలిటీ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహులు శ్రీనివాసరాజు గురయ్యా వెంకటరెడ్డి ప్రసాద్ నాగరాజు శ్రీనివాసులు గోపి బాబి వై వెంకట్ రమణ తదితర కార్మికులు పాల్గొన్నారు,

## పశ్చిమ బెంగాల్, కాశ్మీర్ లో హిందువులపై జరిగిన దాడులకు బద్వేల్ లో నిరసన ర్యాలీ

పాకిస్తాన్ డౌన్ అంటూ ర్యాలీలో నినాదాలు




బద్వేలు ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: ఈమధ్య కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ చట్టం చేసినప్పటి నుండి భారతదేశంలో భాగమైన పశ్చిమ బెంగాల్, కాశ్మీర్ రాష్ట్రాలలో హిందువులపై చేస్తున్న మారణకాండ చాలా దారుణమైన దుశ్చర్యగా భావించి..ప్రభుత్వం చేసిన చట్టం న్యాయం అనిపించకపోతే నిరసన తెలియజేయవచ్చు. కానీ, అమాయకులైన హిందువులను చంపడం అత్యంత హేయమైన చర్యగా, దుర్మార్గపు చర్యగా ఒక రాక్షస చర్యగా మనం భావిస్తున్నాం.అక్కడ ఉన్న ప్రభుత్వం ఏకంగా హిందువుల మీద దాడి చేస్తున్న పట్టించుకోకుండా ఉంది కాబట్టి పశ్చిమ బెంగాల్ మరియు కాశ్మీర్ ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేసి రాష్ట్రపతి పాలన పెట్టాలని మనం డిమాండ్ చేస్తూ ఈ నిరసన ర్యాలీ హిందూ బంధువులందరూ ఐకమత్యంతో ఈ నిరసన ర్యాలీలో పాల్గొని హింసకు గురైన తోటి హిందువులకు సానుభూతిని తెలియజేస్తూ చేతగాని ప్రభుత్వాన్ని రద్దు చేయమని కేంద్రాన్ని కోరడం జరిగిందనిచెన్నమరాజు రామకోటి రాజు, కన్వీనర్, హిందూ ధర్మ రక్షా వేదిక ,బద్వేల్ పెరుగు వెంకటయ్య, అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్, బద్వేలు మండలంపత్తిపాటి నరసింహులు, అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్, గోపవరం మండలం ధర్మ శెట్టి వెంకటసుబ్బయ్య బిజెపి పట్టణ అధ్యక్షులు, తుమ్మలపెంట సురేష్ బాబు జొన్నలగడ్డ సుధాకర్ మాజీ బలిజ సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## చిత్తడి నేలల పరిరక్షణకు చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా







నంద్యాల కలెక్టరేట్ ఏప్రిల్ 25 యువతరం న్యూస్: చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలల పరిరక్షణ) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డీఓలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలల గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 519 చిత్తడి నేలలను గుర్తించి వాటిని గ్రౌండ్ ట్రూతింగ్ కూడా చేయడం జరిగిందని, ఇందులో 10 అటవీ శాఖ పరిధిలో, ఇతర ప్రాంతాలలో ఉన్న 509 చిత్తడి నేలలను సంబంధిత శాఖల అధికారులు సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న చిత్తడి భూములను గుర్తించి నోటిఫికేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి సూచించిన ప్రొఫార్మాలో వివరాలు నింపి పంపాలని ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు.

## ఉగ్రవాదం నెత్తురు మంటల్లో మండుతున్న కాశ్మీరం





ఉగ్రవాదం నెత్తురుమంటల్లో మండుతున్న భూతల స్వర్గం సుందర కాశ్మీరం ఉగ్రవాదులు అమాయకుల పై తూటాల దాడికి నెత్తురు మంట లే/పాక్ ప్రేరేపిత ముస్క ర మూకల తూటాల విన్యాసం కాశ్మీరులోయ లో ఉన్మాదంనడి సముద్రపు కెరటాల మధ్య ఊగిసలాడే నాటు పడవ లా అమాయకులైన పర్యాటకుల క్షణక్షణంభయం భయంనిగురు కప్పిన నిప్పులా ఉగ్రవాదుల వీరాంగం పర్యాట కుల పై తూటాలు వర్షం తూట్లు పడిన శరీరాలుఅమాయకుల హాహాకారాలు ఆక్రందనలు రక్తం తో నదిలా ప్రవహించిన మంచు ధారలు కళ వికల మైన బై సరన్ లోయ/ గుండె పగిలిన మానవత్వం మనిషి క్షణక్షణం హృదయాన్ని బండ చేసుకుని ఉగ్రవాదం కత్తి మొనపై నటిస్తున్నాడు అక్కడ కాలంతో పాటు ఊపిరితో రక్తం ఊరేగు తుంది మృత్యు వేళలో రక్తం మబ్బుల్లో అలుముకున్న చీకటి/ రక్తపు మడుగులో క్షణక్షణం 26 మంది ముష్కరుల బుల్లెట్ గాయాలకు బలైపోయారు / కరుడు కట్టిన రాక్షసులు భార్య కళ్ళముందే భర్తను కాల్చి చంపడం దారుణం మానవత్వం లేని ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే/

**డాక్టర్ నల్లా నరసింహమూర్తి**
**సీనియర్ తెలుగు లెక్చరర్**
**శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు**

# జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికకు నివేదికలు ఇవ్వండి






జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో ఏప్రిల్ 25 యువతరం న్యూస్: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పడు కలిగే నష్టాలను నివారించడానికి వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక - నివారణ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో విపత్తు వైపరీత్యాలు సంభవించినప్పడు కలిగే నష్టాలను నివారించడానికి జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.గత సమావేశంలో ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, వరదలు తదితర విపత్తుల నుండి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఎప్పటికపుడు సంబంధిత అధికారులు అందజేయాలన్నారు. బదిలీ అయిన అధికారులు, ఫోన్ నెంబర్లు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గతంలో ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో 2007, 2009 సంవత్సరాలలో చామకలువకు వరదలు సంభవించి నంద్యాల పట్టణం సాధారణ స్థితికి రావడం 15-20 రోజుల సమయం పట్టిందని, ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి ప్రకృతి వైపరీత్యాలు వస్తే వాటిని నివారణకు పకడ్బందీ చర్యల నివారణకు నివేదికలు ఇవ్వాలన్నారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాల వల్ల చేతికొచ్చిన పంటకు నష్టం వాటిల్లడం, కుందేరు, బుగ్గవంక, పాలేరు, గాలేరు, మద్దిలేరు, సప్పిటి వాగులు కుందునదిలో కలవడం తదితర అంశాలపై దృష్టి సారించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో 21 వాగులు 54 గ్రామాల రహదారులకు అనుసంధానమై ఉన్నాయని వాటి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఆర్బిసి, తెలుగు గంగ, కెసి కెనాల్ తదితర సాగునీటి కాలువలపై సరైన ట్రాక్ ఏర్పాటుతో పాటు వాగుల బండ్ పటిష్టతపై ఇరిగేషన్ అధికారులు నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టులలోని మెకానికల్ గేట్స్ ఎప్పటికపుడు తనిఖీ చేయాలన్నారు. రహదారులకు మధ్యలో ఉన్న వాగులపై ఆర్ అండ్ బి సంబంధించి 57, పంచాయతీరాజ్ సంబంధించి 30 కాజ్ వే లు వున్నాయని వాటిని పరిశీలించి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 80 ఆటోమేటెడ్ వాతావరణ కేంద్రాలపై ఎప్పటికపుడు తనిఖీ చేసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. హార్టికల్చర్ కు సంబంధించి బండ్ ప్లాంటేషన్ పై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి 130ఎంఐ ట్యాంకుల్లో ఫిషింగ్ చేస్తున్నారని సదరు ఎంఐ ట్యాంకులకు ఉపాధి హామీ క్రింద వాటిని బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సంగమేశ్వరం నుండి తెలంగాణ వైపు బోట్ల ద్వారా ప్రజా రవాణా జరుగుతుందని వాటికి సంబంధిత శాఖల నుండి అనుమతి ఉండేలా చూడాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి నిర్మిస్తున్న నీటి తొట్లను నాణ్యతతో నిర్మించాలని అందులో నిత్యం పశువులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా గోగ్రాసము అందుబాటులో ఉంచుకోవాలన్నారు.విద్యుత్ కు సంబంధించి హెవీ గేజ్ వచ్చినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వబ్ల్యూఎస్ కు సంబంధించి చిన్న నీటి సమస్య కూడా తలెత్తకుండా సరైనా సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో త్రాగు నీటి ఇబ్బంది లేకుండా ఆర్డీఓలు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకులు కూడా ఎప్పటికపుడు పూర్తి స్థాయిలో నింపుకుంటూ, క్లీనింగ్ కూడా తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డిడిఎఫ్ కన్సల్టెన్సీ ప్రైవేటు లిమిటెడ్ వారిచే డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ తయారీ చేసి ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో విపత్తు నిర్వహణ ప్రణాళిక తయారీకి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబందించిన అధికారులను సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో చర్చించిన అంశాలు మండల స్థాయిలో తెలిసేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిలు, డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 27,203 మట్టి ఇళ్లు ఉన్నాయని వర్షాల వల్ల కూలిపోయే ప్రమాదం ఉంటుందని అందులో ఎక్కువ శాతం బనగానపల్లెలో 6 వేల వరకు మట్టి ఇళ్లు ఉన్నాయని, అందులో ఉన్న వారికి అర్హత మేరకు ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## వెల్దుర్తి ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలకు అవార్డు











వెల్దుర్తి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా వెల్దుర్తి ఎంపీడీవో సుహాసినమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా గురువారం అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు మరియు సచివాలయ సిబ్బంది కలిసి శుక్రవారం ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ సిబ్బంది పనితనం వల్లే తమకు అవార్డులు వచ్చాయని పేర్కొన్నారు. ఒకరికి ఒకరు సహకారం చేసుకుంటూ వెల్దుర్తి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# సరి కొత్తగా రేషన్ కార్డులు !

బద్వేలు నియోజకవర్గ కూటమి నేత ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేల్ ప్రతినిధి ఏప్రిల్ 25 యువతరం న్యూస్: వైకాపా ఐదేళ్ల పాలనలో ఆహార భద్రతా చట్టానికి తూట్లు పొడిచింది. రేషన్ పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ప్రచార యావతతో పార్టీ రంగులు, జగన్ బొమ్మ ముద్రించి పంపిణీ చేసింది. కూటమి ప్రభుత్వం వాటిని కొత్త డిజైన్లతో అందుబాటులోకి తీసుకురానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ మేరకు ప్రకటన చేశారు. అందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రేషన్ వ్యవస్థలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. అర్హులందరికీ పోషక బియ్యం అందిస్తుంది. ఐరన్ లోపం నివారణకు ఆస్కారం కలుగు తొంది. కార్డులు ఆధునికంగా తయారు చేసి పేదలకు ఇవ్వాలన్న సంకల్పంతో ఉంది. జగన్ ప్రభుత్వం రేషన్ కార్డులు అందజేయడంలో అలసత్వం చేసింది. ఇదే తీరుగా ఆహార భద్రత చట్టం 2013 అమలు మేరకు కార్డులు అందించాల్సి ఉంది. గతంలో జగన్ వైఎస్ చిత్రాలతో కార్డులు ఉండగా వాటిని తొలగించనుంది.

### కొత్త జంటలకు:-

కొత్తగా పెళ్లయిన వారికి కార్డులు ఇవ్వాలన్న నిర్ణయం అమలులో ఉండగా అర్హులైన అందరికీ వీటిని ఇవ్వనున్నారు. తల్లిదండ్రుల నుంచి విడిపోయిన వారికి ఒంటరిగా ఉన్న వారికి కూడా దక్కనున్నాయి. క్యూ ఆర్ కోడ్ తో కార్డులు అందించనున్నారు. కొత్త కార్డులు జారీ విషయంలో డిసెంబర్ 2 నుంచి దరఖాస్తులు స్వీకరించి నూతన సంవత్సరం జనవరి నుండి కొత్త కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ సూచనలు మేరకు ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ప్రభుత్వం ఇవ్వ నుందని అర్హులైన వారు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రజా నాయకుడు ప్రముఖ రైల్వే క్లాస్ వన్

